
ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ లోతేటి శివశంకర్


ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి


జగనన్నకు స్వాగతం పలుకుతున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి


సీఎంకు పుష్పగుచ్ఛమిస్తున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్


ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

దారులన్నీ లింగంగుంట్లకే...

- వేలాదిగా తరలివచ్చిన జనం
- జెండాలు పట్టుకుని.. జగనన్నినాదం...
- ఈల వేసి మరీ ఉత్సాహపరిచిన వైనం

చిలకలూరిపేట: చారిత్రక ప్రదేశం కొండవీడు–ఆధ్యాత్మిక కేంద్రం కోటప్పకొండ నడుమ పర్యాటక ఉత్సవాలు, త్రికోటేశ్వర స్వామి తిరునాళ్లను తలపించే విధంగా జనజాతర జరిగింది. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమం ప్రారంభోత్సవం చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగంగుంట్ల గ్రామంలో గురువారం జరిగింది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరైన ఈ సభకు సమీప గ్రామాల ప్రజలే కాదు సుదూర ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చారు. దీంతో బహిరంగ సభా ప్రాంగణం నిండి రహదారులు, చెట్లు పుట్టలు ఎక్కడ చూసినా జనం సమూహంతో నిండిపోయాయి. సీఎం పర్యటనలో సైడ్‌లైట్స్‌ను పరిశీలిస్తే...

జగనన్న పక్షానే రైతన్న...

వైఎస్సార్‌సీపీ రైతు పక్షపాతి.. అన్నదాతలు జగనన్న పక్షానే అనే నినాదాన్ని చాటుతూ తమ ట్రాక్టర్లకు పార్టీ జెండాలను కట్టుకుని బహిరంగ సభకు రావడం చుట్టు పక్కలా సంతోషంగా చక్కర్లు కొట్టడం అందర్నీ ఆకట్టుకుంది.

మేము సైతం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం...

సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే విద్యా, వైద్యం సేవలు ప్రజల చెంతకు సక్రమంగా చేరాలి... ముఖ్యమంత్రి ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఆయన ఆశయాలను సాధించేందుకు తామంతా సారథులవుతామని వెల్లడించారు పలువురు వైద్యవిద్యార్థులు. క్షేత్రస్థాయిలో తమ వైద్య సేవలు అందించి అందరి ఆరోగ్య సంరక్షణలో భాగస్వాములవుతామని ముక్తకంఠంతో వారంతా వెల్లడించారు.

మేము ఈలవేస్తే ప్రతిపక్షం ఉలికిపడతది...

జగనన్న పాలన సూపర్ అంటూ విజిలేసి చెబుతున్న వీరు నాదెండ్ల మండలం తూబాడు గ్రామానికి చెందిన కె.ఏసుదయమ్మ, మబ్బు దివ్య. నవరత్న సంక్షేమ పథకాల్లో ఏదైనా మహిళలకు అత్యంత ప్రాధాన్యత కల్పించి వారి అభ్యున్నతికి కాంక్షించే జననేతను చూసేందుకు ఎంతో ఉత్సాహంగా వచ్చామని మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమంటున్నారు.

జగన్ మామయ్యను చూడాలని...

వైఎస్సార్‌సీపీ జండా పట్టుకుని బహిరంగ సభకు తల్లితో పాటు వస్తున్న ఈ చిన్నారులు చిలకలూరిపేట పట్టణానికి చెందిన కేజియా, షర్మిలా. పిల్లలకు తల్లిదండ్రులు అందించే ఆస్తి విద్య అని భావించి ఆ విద్యా అభివృద్ధికి ఎన్నో పథకాలను అమలు చేస్తున్న జగన్ మామయ్యను దగ్గరగా చూడాలని వచ్చామని తెలిపారు.

అక్కాచెల్లెళ్లంతా అండగా ఉంటాం..

మహిళలకు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని భావించి రాజకీయ, ఆర్థిక, సామాజికంగా 50 శాతం పదవుల్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదే.

అంతేకాకుండా అభివృద్ధి పనుల్లోనూ వారికే మొదటి ప్రాధాన్యతను అందించి ప్రోత్సహిస్తున్న నేత జగనన్నకు జేజేలు. ప్రతి ఇంటికీ ఓ అన్నలా భరోసా కల్పించిన మా అన్న జగనన్నకు ఎన్ని అరాచక శక్తులు అడ్డొచ్చినా ఏమీ కాదు. అక్కాచెల్లెళ్లమైనా మేమంతా అండగా ఉంటామన్నారు.


ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి విడదల రజిని, పక్కన మునిసిపల్ చైర్మన్ రఫాని తదితరులు


పల్నాడు జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న ఆరోగ్య, వైద్యఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

క్లుప్తంగా

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వినుకొండ(నూజెండ్ల): నియోజకవర్గంలోని అన్ని గ్రామసచివాలయాల్లో ఈ నెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక కారంపూడి రోడ్డులోని బొల్లా బ్రహ్మనాయుడు కన్వెన్షన్ హాల్‌లో ఐదు మండలాల నేతలు, గృహసారథులు, ప్రజాప్రతినిధులకు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత జగనన్నే మా భవిష్యత్– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ తెలియజేస్తూ లబ్ధిదారులను కలుస్తూ ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి పార్టీ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి జరగట్లేదనే ప్రతిపక్షాల ప్రచారాన్ని తీవ్రంగా తిప్పికొట్టాలన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభు త్వ స్కూళ్లు, వైద్యశాలల అభివృద్ధి, ప్రతి గ్రామంలో సచివాలయాలు, ఆర్‌బీకే, హెల్త్‌సెంటర్ల నిర్మాణాలు కూడా అభివృద్ధి కిందకే వస్తాయన్నారు. సమావేశంలో ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఇయం. స్వామి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్.ఏ. హనీఫ్, ఎస్టీ విభాగ జోనల్ ఇన్‌చార్జి పాలపర్తి వెంకటేశ్వరరావు, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు పి.శివారెడ్డి, రొంపిచర్ల జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబులురెడ్డి, జిల్లా కార్యదర్శి కందుల ఎజ్రా మాట్లాడగా, ఎంపీపీ మోర బోయిన సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

కిస్నా బ్రాండ్ డైమండ్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

- హాజరైన మాజీ మంత్రి వెలంపల్లి
- సందర్శించిన ఉన్నతాధికారుల సతీమణులు

నరసరావుపేట: జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని పాతూరులోగల శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శారదంబ జ్యువెలర్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిస్నా బ్రాండ్ డైమండ్, బంగారు నగల మెగా ఎగ్జిబిషన్ గురువారం ప్రారంభమైంది. శారదాంబ జ్యువెలర్స్ అధినేత, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తాచే ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ సతీమణి లక్ష్మీ శంకర్, జాయింట్ కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ సతీమణి భాగ్య శ్యామ్ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీశంకర్ మాట్లాడుతూ హైదరాబాద్, విజయవాడ, వైజాగ్ నగరాలలో ఇలాంటి ఎగ్జిబిషన్లను చూశామని, అయితే నరసరావుపేటలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కలెక్షన్లు పరంగా నూతన మోడల్స్‌లో అందుబాటులో ఉంచారన్నారు. ప్రత్యేకంగా విక్టోరియా హారాలు ఎంతగానో ఆకర్షణ ఉన్నాయని తెలిపారు. బంగారు నగలు డైమండ్ నగలు ఆసక్తి ఉన్నవారు ఇలాంటి ఎగ్జిబిషన్లో సందర్శించి కొనుగోలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈనెల తొమ్మిదో తేదీవరకు ఎగ్జిబిషన్ ఉంటుందని, కావున ప్రజలందరూ తిలకించి కొనుగోలు చేసుకోవాల్సిందిగా సుబ్బరాయ గుప్తా కోరారు.


ఎగ్జిబిషన్ ప్రారంభంలో పాల్గొన్న మంత్రి వెలంపల్లి, నాగసరపు సుబ్బరాయ గుప్తా

హిందీ పరీక్షకు ముగ్గురు గైర్హాజరు

నాదెండ్ల: మండలంలో మూడు పరీక్షా కేంద్రాల్లో గురువారం పదో తరగతి హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. సాతులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 235 మంది విద్యార్థులకు గాను ఒక్కరు గైర్హాజరు కాగా, నాదెండ్లలో 117 మందికి గాను ఒక్కరు, చిరుమామిళ్ళ నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 192 మందికి గాను ఒక్కరు గైర్హాజరయ్యారు. డిప్యూటీ డీఈవో వేణుగోపాల్ తనిఖీ చేశారు. పోలీసులు మూడు కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. చీఫ్ సూపరింటెండెంట్‌లుగా బొడ్డుపల్లి శ్రీనివాసరావు, విజయభారతి, జానకీరామ్ వ్యవహరించారు.

యడ్లపాడు టు లింగంగుంట్ల



యడ్లపాడు: చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో గురువారం జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివెళ్లారు. పార్టీ జెండాలను కట్టుకుని బైక్, ఆటో, ట్రాక్టర్, బస్సుల్లో ఆనందోత్సవాలతో జగన్ నినాదాలు చేస్తూ ఉదయం 9 గంటలకే ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలి వెళ్లారు. చిలకలూరిపేట పట్టణం మీదుగా లింగంగుంట్ల గ్రామంలోని సభవేదికకు చేరుకుని ఎండల్ని సైతం లెక్కచేయక మధ్యాహ్నం సభ ముగిసేవరకు ఉన్నారు.

మే 13న మెగా జాతీయ లోక్ అదాలత్

వినుకొండ (నూజెండ్ల): జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మే 13వ తేదీన మెగా జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎ.తౌషిద్ హుస్సేన్ గురువారం తెలిపారు. ఈ లోక్‌అదాలత్‌లో రాజీ పడదగిన సివిల్, క్రిమినల్, చెక్‌బౌన్స్ కేసులతో పాటు పలురకాల వివాదాలకు సంబంధించిన కేసులను కక్షిదారులు రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కోర్టు ఆవరణలోని మండల న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

హోరెత్తిన జయహో జగనన్న నినాదం



నాదెండ్ల: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో గురువారం జరిగిన ఫ్యామిలీ డాక్టర్ ప్రారంభోత్సవ సభకు మేజర్ పంచాయతీ గణపవరం నుంచి భారీ ఎత్తున 2 వేల మందికి పైగా వెళ్లారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, గణపవరం సొసైటీ చైర్మన్ కాట్రు రమేష్ తదితరులు పర్యవేక్షించారు. జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపీపీ తలతోటి రాణి, మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో సుమారు 52 బస్సులకు పైగా సభకు తరలివెళ్లగా, వీటితో పాటూ ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై జయహో జగనన్న అంటూ నినాదాలతో వేలాది మంది తరలివెళ్ళారు.

యడ్లపాడులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ



యడ్లపాడు: మండల కేంద్రమైన యడ్లపాడులో గురువారం వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమం ప్రారంభోత్సవ సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గం విచ్చేసిన సందర్భంగా గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయం కూడలి వద్ద పార్టీ పతాకాన్ని నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరించి జై జగన్ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి రాచమంటి చింతారావు, ఎంపీటీసీ సభ్యుడు కీర్తి అరుణ్‌కుమార్, మాదం శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, యామర్తి కోటేశ్వరరావు, బొంతా ప్రభుదాసు, కర్నాటి సుబ్బారావు, వార్డు మెంబర్ షాజహాన్, పైపల్లె, కిందపల్లె ఎస్సీలు, కొత్తూరు మైనార్టీలు పాల్గొన్నారు. అనంతరం వివిధ వాహనాలకు పార్టీ జెండాలను, స్టిక్కర్లను పెట్టుకుని జగన్ బహిరంగ సభకు తరలి వెళ్లారు.

రోటాప్రోతో నాలుగు స్టంట్లు అమరిక

అత్యాధునిక ఆపరేషన్‌తో మహిళ ప్రాణాలు కాపాడిన డాక్టర్ కారసాని

నరసరావుపేట: స్థానిక మహాత్మాగాంధీ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్‌లో గుండెపోటుతో బాధపడే 65ఏళ్ల మహిళకు పల్నాడు జిల్లాలో తొలిసారిగా అత్యాధునిక రోటా ప్రో విధానం ద్వారా స్టంట్లు అమర్చి ఆమె ప్రాణాలను కాపాడారు. గురువారం హాస్పిటల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అధినేత డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి వివరాలను తెలియచేశారు. నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామానికి చెందిన ఖాసీంబీకి పదేళ్ల క్రితమే గుండెపోటు రావటంతో రెండు స్టంట్‌లు అమర్చారు. మళ్లీ పదిరోజుల క్రితం గుండెపోటు రావటంతో యాంజియోగ్రామ్ చేసి చూడగా అప్పుడు వేసిన స్టంట్లు బాగానే ఉన్నాయని, మరోరెండు చోట్ల నూతనంగా కాల్షియంతో వాల్వ్ పూడికలు ఏర్పడినట్లు గుర్తించామన్నారు. దీనిపై ఆమెకు బైపాస్ సర్జరీ చేయించుకోవాలని సూచించామన్నారు. దీనికి ఆ మహిళ అంగీకరించక పోవటంతో మందులు వాడినా పదే పదే గుండెపోటు వస్తుండటంతో స్టంట్లు అమర్చాలని నిర్ణయించామన్నారు. రోటాబ్లేషన్ విధానంతో కాల్షియంను తొలగించి యాంజియో ప్లాస్టీచేసి విజయవంతంగా నాలుగు స్టంట్లు అమర్చటం జరిగిందన్నారు. రోగి కోలుకొని రెండోరోజు ఇంటికి వెళ్లటం చాలా ఆనందంగా ఉందన్నారు.


విలేకర్ల సమావేశంలో రోగి ఖాసింబీతో డాక్టర్ కారసాని

• క్షీరాభిషేకం



వైఎస్సార్ ఆసరా ద్వారా డ్వాక్రా మహిళలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి మహిళలు క్షీరాభిషేకం నిర్వహించారు. మూడో విడత వైఎస్సార్ ఆసరా వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం 27, 28, 31 వార్డులకు సంబంధించి పాతూరులోని సచివాలయం ముందు నిర్వహించిన కార్యక్రమానికి మహాత్మా గాంధీ పట్టణ సమైక్య అధ్యక్షురాలు సయ్యద్ ఫాతిమా అధ్యక్షత వహించారు. సీఎం జగన్‌తో పాటు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మహిళలు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి 27వ వార్డు మాజీ కౌన్సిలర్ గోగుల శంకరమ్మ, 28వ వార్డు ఇన్చార్జి కురుగుంట్ల కోటిరెడ్డి, 31వ వార్డు మాజీ కౌన్సిలర్ కారుమంచి మీరావలి పాల్గొన్నారు.

ఏకమొత్తం పన్ను చెల్లింపుతో ఐదుశాతం రాయితీ



నరసరావుపేట: ఈ ఆర్థిక సంవత్సరం 2023–24కు సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను ఏప్రిల్ 30వ తేదీలోగా ఒకేసారి ఏకమొత్తం చెల్లించి ఐదుశాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాసరావు పట్టణ ప్రజలను కోరారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ సదవకాశాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా వినియోగించుకుని తన ఆస్తులకు చెందిన రూ.7.46 లక్షలు చెల్లించారన్నారు. కావున పట్టణంలోని ప్రజలు కూడా ఆస్తి, ఖాళీ స్థల పన్నులను ఏక మొత్తంలో చెల్లించి ఐదుశాతం రాయితీ పొందాలని కోరారు.